క్లుప్తంగా

నేడు దేవరకొండకు మంత్రి జగదీష్‌రెడ్డి రాక

దేవరకొండ : నేడు నియోజకవర్గానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రానున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభించడంతో పాటు మండలంలోని పెంచికల్‌పహాడ్‌లో నిర్మించిన అవుట్ డోర్ స్టేడియం ప్రారంభించి, అనంతరం పీఏపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటైన గుడిపల్లి మండలానికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

వన్యప్రాణి వారోత్సవాలు



సదస్సులో మాట్లాడుతున్న సదాశివయ్య

దేవరకొండ : పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అటవీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్య పాల్గొని మాట్లాడారు. ప్రకృతిలో పాముల ప్రాముఖ్యతను, పాములు చేసే మేలు గురించి తెలియజేశారు. అనంతరం పాములను పట్టే విధానంపై అవగాహన కల్పి ంచారు. కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారులు బి.సాయిప్రకాశ్, ఎన్.భాస్కర్, ప్రిన్సిపాల్ రామరాజు, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ఈనెల5 నుంచి (గురువారం) మున్సిపాలిటీలో పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. మంగళవారం ఆయన పట్టణానికి చేరుకున్న చీరలను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, అయోధ్య, అమృతం సత్యం, దుర్గాప్రసాద్, మెప్మా సీఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హైదరాబాద్‌లో ఈనెల 6, 7, 8 తేదీల్లో జరిగే ఫొటోగ్రఫీ ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను మిర్యాలగూడ డివిజన్ ఫొటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్లే వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్దార్థ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, అధికార ప్రతినిధి కొత్తపల్లి సైదులు, ఉపాధ్యక్షులు నాగార్జున, సీనియర్ ఫోటోగ్రాఫర్లు వెంకన్న, బ్రహ్మం, శ్రీను, తిరుమలగిరి సైదులు, కిరణ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అధ్యక్షతన పార్టీ గ్రామ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సపావత్ హట్యానాయక్, అధ్యక్షుడిగా ఇస్లావత్ శివనాయక్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకారపు గోపాల్, వసంత్, ఖాదర్, సద్దాం, శివచరణ్, శివనాయక్, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

15శాతం ఐఆర్ ప్రకటించాలి

దేవరకొండ : పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కనీసం 15శాతం ఐఆర్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి అన్నారు. మంగళవారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సంఘం సభ్యులు వంగునూరి లింగయ్య, కంచర్ల నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఐజాక్, యూసుఫ్‌షరీఫ్, శాంతకుమారి, తదితరులున్నారు.

నత్తనడకన 'గిరివికాసం'

- సర్వేలకే పరిమితమైన అధికారులు
- బోర్లు వేయడంలో జాప్యం
- లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు

గుర్రంపోడు : గిరిజన రైతుల భూములను సాగులోకి తెచ్చేలా అందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా అమలవుతున్న గిరివికాస పథకం నత్తనడక సాగుతుంది. 2022జూన్‌లో దరఖాస్తులను స్వీకరించి అక్టోబర్ నెలలో జియాలజిస్టు సర్వే ఆధారంగా గత మార్చి నెలలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. మే నెలలో భూగర్భ జలవనరుల శాఖ బోర్లు వేయడానికి సిద్ధం కాగా డ్వామా అధికారులు తామే బోర్లు వేస్తామనడంతో అంతటితో నిలిచిపోయింది. మండలంలో 27యూనిట్లకుగాను దరఖాస్తులు అందగా నీటి లభ్యత గుర్తించిన 16యూనిట్లలో బోర్లు వేయాల్సి ఉండగా ఇంతవరకు ఒక్క బోరు వేయలేదు. బోర్లకు టెండర్ పక్రియలో తీవ్ర జాప్యం జరిగింది. బోర్ల యజమానులు ప్రభుత్వం నిర్ధేశించిన రేటు తమకు గిట్టుబాటు కాదని ముందుకు రాకపోవడంతో అడుగు ముందుకు పడలేదు.



సర్వే చేస్తున్న భూగర్భజల వనరుల శాఖ అధికారులు

ఆశయం ఘనం.. అమలులో అధమం..

సొంతంగా బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించుకోలేక మెట్ట పంటలనే నమ్ముకుని జీవితాలు గడుపుతున్న గిరిజనులను గుర్తించి వారి భూములను సాగులోకి తెచ్చే ఈ పథకం వారి పాలిట వరప్రసాదమే. మండలంలో తేనపల్లితండా, ఘాశీరాం తండాల పరిధిలోని లబ్ధిదారులంతా తమకు బోర్లు ఎప్పుడు వేస్తారని ఎదురు చూస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా భూముల్లోని బండరాళ్లను తొలగించి సాగులోకి తెచ్చి పండ్లతోటలను సాగు చేసుకునేలా ప్రోత్సహించాల్సి ఉన్నా ఏడాది కాలంగా ఎదరుతెన్నులు తప్పడం లేదు.

తక్షణమే బోర్లు వేయాలి



ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో కనీసం బోర్లు వేస్తే సాగు చేసిన పంటలను గిరిజనులు కాపాడుకునే అవకాశం ఉండేది. బోర్లు వేయడానికే ఏడాదికి పైగా సమయం పడితే పూర్తిగా సాగులోకి తెచ్చేందుకు ఎన్ని ఏళ్లు పడుతుందోనని అనుమానం ఉంది. ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో పథకం అమలు చేసి గిరిజనుల భూములను సాగులోకి తీసుకురావాలి.

– వడిత్య జవహర్‌లాల్, లబ్ధిదారుడు, తేనపల్లి తండా

త్వరలోనే బోర్లు వేయిస్తాం



మండలంలో గిరివికాస పథకం కింద ఎంపికైన 16యూనిట్లలో త్వరలో బోర్లు వేస్తాం. రిగ్గు యజమానులు ముందుకు రాకపోవడంతో సవరించిన రేట్లతో మళ్లీ ప్రతిపాదనలు ఉన్నతాధికారులు పంపించారు. ఉపాధిహామీ పథకంలో లబ్ధిదారులు భూములను సాగులోకి తెస్తాం.

– శ్రీపాద సుధాకర్, ఎంపీడీఓ

గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : గ్రామాల సమగ్ర అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బండమీదితండా, రేకులగడ్డ, నల్లచెలమూల, పెద్దమూల, కాట్రావత్‌తండా, యాపలపాయతండాలలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలు త్వరగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అనంతరం నేరెడుగొమ్ము మండలంలోని దాసర్లపల్లితండాలో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నూన్సావత్ పార్వతి, బాణావత్ పద్మ, జెడ్పీటీసీలు నేనావత్ బుజ్జి, కేతావత్ బాలునాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, లోకసాని తిరుపతయ్య, ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్ రెడ్డి, కేతావత్ శంకర్, పాలగోని సత్యనారాయణ, మహేశ్, మున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

5న ఉపాధిహామీపై ఓపెన్‌ఫోరం

పెద్దవూర : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 5న(గురువారం) ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలకు సంబంధించి 01-12-2019 నుంచి 31-03-2023 వరకు (మూడు సంవత్సరాలకు) ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలో భాగంగా ఓపెన్‌ఫోరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి : రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలో రూ.6కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. 9ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు రైతు బాంధవుడిగా సీఎం కేసీఆర్ నిలిచారని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు పసలేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు అవుతున్నాయా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు వేసి మరోసారి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా రైతుసంఘం నాయకుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, అనిరెడ్డి నాగలక్ష్మి, మజ్జిగపు పద్మ, అంకెపాక రాజు, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు నంద్యాల శ్రీరాంరెడ్డి, గడ్డం రాములమ్మ, పీఏసీఎస్ చైర్మన్లు సుధీర్‌రెడ్డి, జెర్రిపోతుల రాములుగౌడ్, శేఖర్, మార్కెట్ డైరెక్టర్లు కట్టా మల్లేష్‌గౌడ్, గుర్రం శ్రీనివాస్, నాగవెళ్లి శంకర్, తిరుమలేష్, పుట్టల సందీప్, గౌరు శ్రీను, జానకిరాములు, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి వరం

మిర్యాలగూడ : పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వరం లాంటిదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలో మిర్యాలగూడ పట్టణం, మండలానికి చెందిన 201మందికి, అడవిదేవులపల్లి-57, వేములపల్లి-41, మాడ్గులపల్లికి- 57 మందికి, దామరచర్లకు చెందిన 68మందికి మొత్తం 424 మందికి మంజూరైన రూ.4,24,49,184 విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మార్కెట్ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపారావు, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంపీపీలు పోకల శ్రీవిద్యరాజు, నూకల సరళ హన్మంతరెడ్డి, నందినిరవితేజ, ధనావత్ బాలాజీనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, బాబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, జెడ్పీటీసీలు సేవ్యానాయక్, లలితాహాతీరాం నాయక్ తదితరులు ఉన్నారు.



మిర్యాలగూడ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి : ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు ఉండవని నాడు సీఎం కేసీఆర్ చెప్పారని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామని, కాంట్రాక్ట్ వ్యవస్థే లేకుండా చేస్తామని కేసీఆర్ మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి, నూనె వెంకటేశ్వర్లు, ఆరెకంటి రాధాకృష్ణ, శ్రీకాంత్, రమాదేవి, అంజలి, శోభ, నిర్మల, రమణ, స్వరాజ్యం, వీణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

మిర్యాలగూడ టౌన్ : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కౌన్సిలర్ కె.నాగలక్ష్మి సంఘీభావం ప్రకటించారు. అనంతరం అంగన్‌వాడీలు సీఎం కేసీఆర్‌కు పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగుతుందని, త్వరలోనే ఈ పాలనకు చమరగీతం పాడుతారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో సుజిత, జి.కవిత, భాగ్యలక్ష్మి, వజ్రమ్మ, భవానీ, నాగమణి, పి.యాదమ్మ, ప్రమీల, స్వరాజ్యం, భారతి, విజయ, ఝాన్సీ, శ్రీదేవి, రషీద తదితరులున్నారు.



చింతపల్లి : మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు



మిర్యాలగూడలో పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

కాంగ్రెస్ నాయకుల సంఘీభావం..

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కౌన్సిలర్ నాగలక్ష్మి, సిద్దునాయక్, పోలగాని వెంకటేష్, మస్తాన్, అబ్దుల్లా, విష్ణు, శరత్, శ్రీనివాస్‌రెడ్డిలు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



హాలియాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశావర్కర్లు

హాలియా : ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలో ఆశావర్కర్లు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, పీఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, అనూష, సలీమా, రోహిణి, సైదమ్మ, వెంకటమ్మ, సత్యమ్మ, ధనమ్మ, పద్మ ఉన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట తొమ్మిది రోజులుగా ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి మాట్లాడారు. ఏళ్ల తరబడి క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జాల నర్సింహారెడ్డి, ఏవీ రెడ్డి, పవన్‌కుమార్, ఎండీ యూనూస్, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, బద్యానాయక్, కుమార్‌నాయక్, అశోక్‌గౌడ్ ఉన్నారు.



దేవరకొండ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బాలునాయక్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

మిర్యాలగూడ అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న ఆశావర్కర్లు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమాతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలపై స్పందించకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, నాయకులు తిరుపతి రామ్మూర్తి, బావండ్ల పాండు, శ్రీనివాస్, దయానంద్, కరీమున్నీ సాబేగం, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, తాహెర, మంగతాయారు, నాగలక్ష్మి, జ్యోతి, గోపిక, రాజేశ్వరి, సరస్వతి, రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందించాలి

త్రిపురారం : ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను గ్రామాల్లోని ప్రతి మహిళకు అందజేయాలని ఎంపీపీ అనుముల పాండమ్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ భిక్షంరాజ్, ఏపీఎం అశోక్‌కుమార్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి



ప్లాంట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలని మంగళవారం కాంగ్రెస్ నాయకులు కోదాడ- జడ్చర్ల రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్ మాట్లాడుతూ.. కార్మికులకు ఐదు నెలలుగా జీవీఆర్ యాజమాన్యం జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మిక మండల అధ్యక్షుడు వేణునాయక్, రవి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బెజ్జం సాయి, నాయకులు సిద్ధునాయక్, పోలగాని వెంకటేష్, శరత్, విష్ణు, ఇమ్రాన్, మస్తాన్, మహేష్, చందునాయక్, అజయ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

హాలియా : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మన ఊరు - మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనుముల మండలంలోని కొత్తవేనిగూడెం, మధారిగూడెం, చింతగూడెం, రామడుగు, తిమ్మాపురం, యాచారం, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాల్లో సుమారు రూ.7కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన 10సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఊర్లగొండ వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

మత్స్యకారుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



రుద్రారం చెరువులో చేప పిల్లలను వదులుతున్న తిప్పన విజయసింహారెడ్డి తదితరులు

మిర్యాలగూడ : మత్స్యకారుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రారం చెరువులో సబ్సిడీపై ప్రభుత్వం అందించిన 1.87లక్షల చేప పిల్లలను ఎంపీపీ నూకల సరళ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వదిలి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, ఎంపీటీసీ రజిత, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, ఎంపీఓ వీరారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటులో చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి సంఘీభావం ప్రకటించారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడారు. జిల్లా ఏర్పాటు కోసం సాగే ఉద్యమంలో తమవంతు భాగస్వాములు అవుతామన్నారు. ప్రభుత్వం అన్ని వసతులు కలిగి ఉన్న మిర్యాలగూడను తక్షణమే జిల్లాగా ప్రకటించాలన్నారు. దీక్షలో మాడుగుల శ్రీనివాస్, మురళి, కవిత, గోప, రాంబాబునాయక్, వెంకన్న, వసీం, అజ్గర్‌అలతీ, శ్రీనివాస్ రాజు, రసూల్, జయరాజు, జోసప్, సైదులు, కుమార్‌లు ఉన్నారు.

ఇంటి వద్దే రిలే నిరాహార దీక్ష..



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న విద్యార్థులు

పట్టణంలోని శాంతినగర్‌లో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో తన నివాసంలో జిల్లా సాధన కోసం మంగళవారం మహిళలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆమె వెంట బీసీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జానకమ్మ, మహేశ్వరీ, అలివేలు, చంద్రమ్మ, సంధ్యారాణి, పుష్పలత, కొండమ్మ, అలివేలు తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నిరసన

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐఆర్‌ను 5శాతం నుంచి 20శాతం వరకు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని జెడ్పీ హైస్కూల్, బకల్‌వాడీ, మిర్యాలగూడ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 3డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ, ఏరియర్స్, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు తదితర బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ల మధుసూధన్, ఉపాధ్యక్షులు సాజిద్‌అలీ, ఉప్పల పద్మ, కస్తూరి ప్రభాకర్, కర్నాటి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



మిర్యాలగూడ టౌన్: నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడు : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రకటించిన 5శాతం మధ్యంతర భృతిపై మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

మిర్యాలగూడ అర్బన్ : లకింపూర్ కేరిలో రైతులు, పాత్రికేయుడి మరణానికి కారణమైన మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలని కిసాన్‌మోర్చా కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య పాల్గొని మాట్లాడారు. రైతు ఉద్యమంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కందుకూరి రమేష్, శ్రీనివాస్, గోవిందరెడ్డి, శ్రీనివాస్, జిల్లా కనకయ్య, లింగానాయక్, సూర్యం, సైదమ్మ తదితరులున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నాయకులు

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

గుర్రంపోడు : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి సైదులు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పెంచిన గౌరవ వేతనం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు వలిశెట్టి పద్మ, షేక్ ఖతీజాబేగం, చామకూరి రాములమ్మ, వెంకమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ, రేపాక నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నిబద్ధతతోనే ఉపాధ్యాయుడికి గుర్తింపు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : వృత్తి నిబద్ధతతోనే ఉపాధ్యాయుడికి తగిన గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. మంగళవారం మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన పాఠశాల హెచ్ఎం రాపోలు పరమేష్, నియోజకవర్గ స్థాయి అవార్డు గ్రహీతలు విజయలక్ష్మి, అరుణకుమారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కె.శ్రీనివాస్, నాంపల్లి సైదులు, నాగయ్య, వీరయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.